News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :190 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 16, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 'వికసిత్ భారత్' వైపు అడుగులు



- ఎర్రకోటపై ఎగిరిన మువ్వన్నెల జెండా
- స్వదేశీ పరిజ్ఞానం, సాంస్కృతిక వైభవంతో సాగిన 80వ స్వాతంత్ర్య వేడుకలు
- ఎర్రకోటపై వరుసగా 13వ సారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన మోదీ
- 105 ఎంఎం లైట్ గన్స్‌తో 21 తుపాకుల వందనం..
- 'వందేమాతరం' ప్రత్యేక ఆలాపన
- సరస్సుల పేర్లతో అతిథుల బ్లాకులు.. 5 వేల మందికి ప్రత్యేక ఆహ్వానం
- సంప్రదాయ దుస్తుల్లో 1,500 మంది కళాకారుల రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు



న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. జాతీయ గేయం 'వందేమాతరం' రూపుదిద్దుకుని 150 ఏళ్లు పూర్తవుతున్న శుభతరుణంలో ఈ ఏడాది వేడుకలు ప్రత్యేక చారిత్రక స్ఫూర్తిని సంతరించుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా 13వసారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాలు మరియు ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతం 'జనగణమన'తో - మిగతా3లో



## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన
- ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ
- స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు

హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. - మిగతా3లో

## జెన్-జీ, జెన్-ఆల్ఫా లేబుళ్లు పాశ్చాత్య ధోరణి



- మన బిడ్డలను కొడుకులు, కూతుళ్లు అని పిలుద్దాం : అసోం సీఎం హిమంత
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన హిమంత బిశ్వ శర్మ
- జెన్-జీ, జెన్-ఆల్ఫా వంటివి యూరోపియన్ సంస్కృతి నుంచి వచ్చాయని వెల్లడి
- యువత పాశ్చాత్య భావనల ప్రభావంలో పడొద్దని హితవు



## శబరిమలలో చింగం మాస పూజల కలకల

- నేడు సాయంత్రం తెరుచుకోనున్న ఆలయ ద్వారాలు
- మలయాళ నూతన సంవత్సరం వేళ అయ్యప్ప స్వామి దివ్య దర్శనం..
- 21 వరకు ప్రత్యేక పూజలు, విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం బోర్డు



## 22ఏ పేరుతో భారీ దోపిడీ

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

## తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే.. కులగణన

- తెలంగాణను ఆదర్శంగా తీసుకునే కేంద్రం జనగణనలో కులగణనను చేర్చింది
- త్వరలోనే ఆన్‌లైన్‌లో ప్రజావాణి... ఎక్కడి నుంచైనా అర్జీలు పంపవచ్చు
- విద్యాసంస్థల్లో వివక్ష నిర్మూలనకు త్వరలో రోహిత్ వేముల చట్టం
- సినీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- 2.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు
- మూసీ, ఫ్యూచర్ సిటీ నిర్వాసితులకు పరిహారం... త్వరలో నెక్స్ట్--జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- గోల్కొండ కోటపై జాతీయజెండాను ఆవిష్కరించిన సీఎం



హైదరాబాద్

'రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జనగణనలో కులగణన చే యాలన్న తెలంగాణ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో చేసిన కులగణన నివేదికను కేంద్రానికి పంపించాం. దీనితో కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడానికి దోహదపడింది. దేశంలోనే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించి కులాల వారీగా సామాజిక స్థితిగతులను వెల్లడించాం. 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి వ ర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర - మిగతా3లో

## 'విశ్వగురు' లక్ష్యానికి శత్రు శక్తుల విఘాతం

- మోహన్ భగవత్ హెచ్చరిక
- స్వాతంత్ర్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
- నాగ్‌పూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానంలో మువ్వన్నెల పతాకావిష్కరణ..
- స్వేచ్ఛను కాపాడుకోవడమే అసలైన విధి



# తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే.. 'కులగణన'

-మొదటిపేజీ తరువాయి

సృష్టించింది. బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపించాం. చివరగా దేశంలో 1931లో బ్రిటిష్ పాలనలో కులగణన జరిగింది'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు ఆయన పరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..



### ఇక ఆన్‌లైన్‌లో ప్రజావాణి..

ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ప్రారంభించి త్వరలోనే ఇక ఆన్‌లైన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. రాష్ట్రంలో ఏ మూల నుంచి అయినా ఆర్జీలను నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తాం. వాటి పరిష్కార పురోగతిని ప్రత్యేక డ్యాష్‌బోర్డు ద్వారా నిరంతర పర్యవేక్షిస్తాం. ఈనెల 17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ స్కీమ్ అమల్లోకి తెచ్చాం. టీ--ఫైబర్ ద్వారా భారత్ నెట్ రెండో దశలో 8,895 గ్రామపంచాయతీలకు డిజిటల్ కనెక్టివిటీ విస్తరించాం.

### మూసీ బాధితులకు నష్టం కలిగించం...

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి మొత్తం వ్యయంలో 12.4 శాతం కేటాయించాం. కనీస వేతనాలను సవరించి 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కల్పించాం. గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాం. సినీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చాం. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులపై వివక్షను అరికట్టేందుకు రోహిత్ వేముల తెలంగాణ చట్టానికి రూపకల్పన చేస్తున్నాం. 55 కి.మీ. పరిధిలో మూసీ పునరుజ్జీవనంలో భాగంగా 39 కొత్త ఎస్టీపీల నిర్మాణంతోపాటు 2.5 టీఎంసీల గోదావరి నీళ్లను మూసీకి తరలించే ప్రణాళికను తీసుకెళ్తున్నాం. మూసీ పరీవాహకంలో నివాసితులకు ఎలాంటి కష్టం, నష్టం కలిగించం. మీ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది.

### ఫ్యూచర్ సిటీ రైతులకు పరిహారం

రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశ జీడీపీలో రాష్ట్రవాటాను 10 శాతానికి పెంచే దిశగా ముందుకు సాగుతున్నాం. భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్--జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి భూములిచ్చిన ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటాం. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన రాష్ట్ర వాటా సాధించే విషయంలో రాజీ లేదు. అటు తుమ్మడిహెట్టి నుంచి ఇటు పాలమూరు వరకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. టీజీ--ఐపాస్‌తో రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయి. నెక్స్ట్--జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ--2026తో తెలంగాణను ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో నిలబెట్టేలా దిశా నిర్దేశం చేసుకున్నాం.

### కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ టవర్స్..

తొలి దశలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షల ఇందిమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నాం. అధికారం చేపట్టిన 32 నెలల్లో దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెట్టాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ--ప్రైమరీ విద్య ప్రారంభించాం. ప్రభుత్వ శాఖల్లో 72 వేల ఉద్యోగ నియామకాలను పూర్తి చేశాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. దక్షిణ భారత దేశంలో తొలి రోబోటిక్ కిడ్నీ మార్పిడి నిర్వహించిన తొలి ప్రభుత్వ ఆస్పత్రికి నిమ్స్ చరిత్ర సృష్టించింది. డ్రగ్స్, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేసి కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణకి టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేసుకున్నాం.

# రేవంత్ మార్క్ సింగిల్ హ్యాండ్ ఫైట్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న పొలిటికల్ వార్ రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై దాడిని పీక్స్‌కు తీసుకెళ్లింది. టెస్సరాక్ట్ భూ కేటాయింపుల వివాదం, మూసీ ప్రక్షాళన వ్యయం, సీఎం రేవంత్ రెడ్డి సోదరుల ప్రమేయం, లగచర్ల ఘటన, హైడ్రా కూల్చివేతలు తదితర అంశాలను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం రోజుకో ప్రెస్‌మీట్, సోషల్ మీడియా క్యాంపెయిన్లతో హోరెత్తిస్తోంది. అయితే, ఈ స్థాయి పొలిటికల్ అటాక్‌ను ఎదుర్కొని, ప్రభుత్వ ఇమేజ్‌ను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన కమ్యూనికేషన్ గ్యాప్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.బీఆర్ఎస్ నేతలు గుప్పించే పొలిటికల్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ప్రధానంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే మీడియా ముందుకు వస్తున్నారు. అయితే, శ్రీధర్ బాబు శైలి అత్యంత విద్యావంతమైనది, సాంకేతికాంశాల చుట్టూ తిరిగేది. ఆయన పాలసీ రూల్స్, చట్టపరమైన నిబంధనలను కూలంకషంగా వివరించినప్పటికీ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అగ్రెసివ్ , మాస్ పొలిటికల్ అటాక్‌ను కౌంటర్ చేయడానికి ఆ వివరణలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పొలిటికల్ ఆరోపణలకు సమాధానం పొలిటికల్ లాంగ్వేజ్‌లోనే ఉండాలి తప్ప, కేవలం టెక్నికల్ డిఫెన్స్ ఇవ్వడం వల్ల ప్రతిపక్షాలు సృష్టించే నెరేటివ్ జనాల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం ఉందనేది క్యాడర్ భావన.రేవంత్ కేబినెట్‌లో బలమైన వాగ్ధాటి, ప్రతిపక్షాలను ఉతికిఆరేయగల సీనియర్ నేతలు, మంత్రులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష దాడిని ఎదుర్కొనే విషయంలో వారు మౌనం దాల్చడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడిన పలువురు కీలక నేతలు, ప్రస్తుతం తమ తమ శాఖలకే పరిమితమవుతున్నారు తప్ప, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యతను తమ భుజాన వేసుకోవడం లేదు. దీని వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగే వరకు వేచి చూసే ధోరణి






ఉందా? అనేది కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది.నేటి రాజకీయాల్లో సోషల్ మీడియానే ప్రధాన ఆయుధం. కేటీఆర్, హరీష్ రావు ప్రతి ఆరోపణను ఎక్స్ , యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్‌లలో ప విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ అత్యంత సమర్థవంతంగా ప్రతికూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ సోషల్ మీడియా వింగ్ మాత్రం దానికి తగిన స్థాయిలో, అంతే వేగంగా డిఫెన్స్ లేదా కౌంటర్ అటాక్ చేయలేకపోతోంది. సాంకేతిక ఆధారాలతో కౌంటర్ వీడియోలు వదలడంలో కాంగ్రెస్ తీవ్రంగా వెనుకబడి పోయింది ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా బహిరంగ సభల్లో లేదా ప్రత్యేకంగా నిర్వహించే సమావేశాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే, ఒక ముఖ్యమంత్రి ప్రతి చిన్న ఆరోపణకూ సమాధానం చెప్పుకుంటూపోవడం రాజకీయంగా సరైన వ్యూహం కాదనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ మాట. సీఎంకు మద్దతుగా ద్వితీయామ్నాయ నాయకత్వం , అధికారిక ప్రతినిధులు, మంత్రులు రంగంలోకి దిగి రోజువారీ దాడులను తిప్పికొట్టాలి. కానీ, కాంగ్రెస్‌లో సీఎం ఒక్కరే మాట్లాడటం, మిగిలిన వారంతా ప్రేక్షక పాత్ర పోషించడం వల్ల కేటీఆర్, హరీష్ రావుల దాడి మరింత పదునెక్కుతోంది. ప్రతిపక్షం చేసే దాడిని తక్కువగా అంచనా వేయడం అధికార పార్టీకి ఎప్పుడూ ప్రమాదకరమే. కేవలం దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాంకేతిక వివరణలతో సరిపెట్టకుండా.. అగ్రెసివ్ పొలిటికల్ వాయిస్ ఉన్న నేతలతో ఒక 'కమ్యూనికేషన్ వార్ రూమ్'ను కాంగ్రెస్ వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావుల మైండ్ గేమ్‌కు చెక్ పెట్టాలంటే.. కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ గ్యాప్‌ను భర్తీ చేసుకుని, కలెక్టివ్ అటాక్ మోడ్‌లోకి రావడం తక్షణ అవసరమని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# రేవంత్ ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ :** రాజకీయాలలో గతంలో ఈ స్థాయిలో సంచలన పరిణామాలు జరిగేవి కావు. కానీ ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకొని గులాబీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా రేవంత్ నాయకత్వాన్ని తప్పుపడుతున్నారు. ఇక ఒక ఎమ్మెల్యే అయితే మరింత ముందడుగు వేసి రేవంత్ ముందే.. అనకూడని మాట అనేశాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. తొందరపాటు వల్ల జరిగిందా అనే విషయాన్ని పక్కన పెడితే.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. ఒకసారిగా సీఎం కేసీఆర్ అని సంబోధించారు. దీంతో అక్కడ వాతావరణం మారిపోయింది. ఆ తర్వాత తన తప్పు తెలుసుకుని దానం నాగేందర్ సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను గులాబీ పార్టీ నేతలు విస్తృతంగా సర్క్యులేట్ చేస్తున్నారు. గతంలో కూడా రేవంత్ రెడ్డిని ఓ కార్యక్రమానికి నిర్వాహకులు ఆహ్వానించారు. ఆ సమయంలో వేదిక ముందు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అనబోయి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్ కూడా ఓ కార్యక్రమంలో సీఎం పేరును తప్పుగా పలికారు. ఇలా అనేక సందర్భాలలో రేవంత్ రెడ్డి పేరును నిర్వాహకులు మర్చిపోయారు. చివరికి కాంగ్రెస్ నాయకులు కూడా రేవంత్ రెడ్డి పేరుకు బదులుగా కేసీఆర్ పేరు పలికారు. దీంతో ఇది గులాబీ పార్టీ నేతలకు ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి పేరు సీఎంగా ఎవరూ గుర్తుంచుకోవడంలేదని.. కెసిఆర్ తెలంగాణ ప్రజల్లో.. తెలంగాణ నాయకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గులాబీ పార్టీ నేతలు కవరింగ్ ఇచ్చుకోవడం మొదలుపెట్టారు.ఏదైనా సభ జరిగినప్పుడు.. సమావేశం నిర్వహిస్తున్నప్పుడు నిర్వాహకుల్లో ఒక రకమైన ఒత్తిడి ఉంటుంది. వారిలో తెలియని ఉద్వేగం ఉంటుంది. అప్పుడు వారు మాట్లాడుతున్నప్పుడు తప్పులు దొర్లుతుంటాయి. కాకపోతే నేటి సోషల్ మీడియా కాలంలో ఇటువంటి వాటికే ఆదరణ ఉంటుంది కాబట్టి.. పైగా ప్రత్యర్థి పార్టీలు ఎప్పుడు తప్పు జరుగుతుందా అని ఎదురుచూస్తాయి కాబట్టి.. ఇటువంటి వ్యవహారాలు మీడియాలో విస్తృతంగా సర్క్యులేట్ అవుతుంటాయి. ఇటువంటి వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి ప్రత్యేకంగా ఒక బ్యాచ్ ఉంటుందని విషయాన్ని ప్రముఖంగా చెప్పాల్సిన అవసరం లేదు.. అయితే ఇక్కడ దాన నాగేందర్ రేవంత్ పేరు మర్చిపోయినంత మాత్రాన.. కెసిఆర్ పేరు ప్రస్తావించినతమాత్రాన. రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కాలేరు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వలేరు. ఈ విషయం తెలిసినప్పటికీ.. కొంతమందికి ప్రచార పిచ్చి ఉంటుంది.. వ్యక్తి పూజ ఉంటుంది కాబట్టి.. హడావిడి చేస్తుంటారు. అంతే అంతకుమించి ఏమీ లేదు.



## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది

**హైదరాబాద్ :** తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు

**హైదరాబాద్ :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు-2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్-1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో 'ఫోటో వార్'..

## 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్!

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం ఇప్పుడు సోషల్ మీడియాలో "ఫోటో వార్" రూపం తీసుకుంది. 'ఎక్స్' వేదికగా ఇరు పార్టీల అధికారిక ఖాతాల నుంచే ఎడిట్ చేసిన ఫోటోలతో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో దాడి చేసుకుంటుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ ఫోటోల యుద్ధానికి తెలంగాణ బీజేపీ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ కారణమైంది. "వన్ టీమ్, వన్ మిషన్ - వికసిత్ తెలంగాణ" అనే క్యాప్షన్‌తో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతల గ్రూప్ ఫోటోను బీజేపీ పోస్ట్ చేసింది. దీనిపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. ఆ ఫోటోలో సీఎం రేవంత్ రెడ్డిని చేర్చి "అసలు వ్యక్తిని మర్చిపోయారేంటి?" అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. రేవంత్ రెడ్డి, బీజేపీ ఒక్కటేనని చెప్పే ప్రయత్నం చేసింది.బీఆర్ఎస్ పోస్ట్‌పై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ, అంతకుమించిన దూకుడుతో బదులిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ నేత బండి సంజయ్ కాళ్లపై పడినట్లుగా మార్ఫింగ్ చేసిన ఫోటోను తమ అధికారిక ఖాతాలలో పోస్ట్ చేసి ఎదురుదాడికి దిగింది.ఈ మార్ఫింగ్ ఫొటోల వివాదం ఇక్కడితో ఆగలేదు. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై కేటీఆర్, హరీశ్‌రావు వ్యంగ్య పోస్టులు పెడుతుండగా, కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఫామ్‌హౌస్ పాలన, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ఎత్తిచూపుతూ కౌంటర్లు ఇస్తోంది. గతంలో కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోల్‌ను బీఆర్ఎస్ నకిలీ ఖాతాలతో హైజాక్ చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఆ పోల్ ఫలితాలే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ ట్రోల్ చేస్తోంది.ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే డిజిటల్ మాధ్యమాలను వాడుకుంటున్నామని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ మైండ్‌గేమ్‌ను తిప్పికొట్టడానికే తాము కూడా గట్టిగా బదులివ్వాల్సి వస్తోందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ప్రధాన పార్టీల అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచే ఈ స్థాయిలో మార్ఫింగ్ దాడులు జరగడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సోషల్ మీడియా వార్ మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

## 17న టిమ్స్ ప్రారంభం

**హైదరాబాద్ :** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు.ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ-యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు. దీంతో నిధులను సొంతంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలి ఐదారేళ్ల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది.వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్‌లో, ఆ తర్వాత ఉగాదికి ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని భావించినా, పనులు పూర్తికాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తికావడంతో ప్రభుత్వం దీనిని ప్రారంభించేందుకు సిద్ధమైంది.

## ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగాధనుల త్యాగఫలం ఈనాడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం అని ముందు తరాల వారు కూడా త్యాగధనులను స్మరించుకోవాలని అన్నారు ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య సోదరులకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కడవెండి శ్రీనివాస్ ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ రాయపూడి రవికుమార్ రాయపూడి జయరాం ఊటూరి లక్ష్మీనరసింహారావు ఎడమకంటి రామారావు కూరా శ్రీనివాస్ బుర్లె పుల్లారావు పబ్బతి ప్రదీప్ కందిబండ వేణుగోపాల్ ఎర్రం రామకృష్ణ కోదుమూరు మోహన్ రావు విన్నెమురివెంకట సుబ్బారావు కాజా వెంకటేశ్వరరావు తుమ్మనపల్లి రవీందర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పాలకవర్గ ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్ ఆలయ పూజారి కిరణ్ అయ్యగారు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన...

36వ వార్డ్ వడ్లవిధి బి.ఆర్.ఎస్. పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరిసునీతరాము గద్వాల నియోజకవర్గం గద్వాల కేంద్రంలోని వడ్లవిధీ మరియు వఆవరణలోవడ్డేవిధీ అంగన్వాడీ కేంద్రాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరిసునీతరాము చేతులమీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడచి రేపటి పౌరుల భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే మనం పుట్టిన దేశానికి రుణపడిన వారు అవుతామన్నారు..

ఈకార్యక్రమంలో :- అంగన్వాడీ టిచర్ లు ఆయలు మరియు వార్డ్ ప్రజలు తదితరులు పాల్లోన్నారు

## బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అదిలాబాద్ జిల్లా సి.కే న్యూస్ ప్రతినిధి...**

భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.

ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ హాజరై దేశభక్తి నినాదాల మధ్య స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగి, భారతదేశాన్ని మరింత బలమైన దేశంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు.

## పీయం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ డిజిటల్ క్లాస్(ఐ.ఎ.ఫ్. పి) డిజిటల్ క్లాస్ ప్రారంభించిన ఎమ్మెల్యే ...

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు గద్వాల్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కాలనీ నందు పి ఎం సి ప్రభుత్వ అభ్యసన పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ డిజిటల్ క్లాస్(ఐ.ఎ.ఫ్. పి) దాత బండ్ల రాజశేఖర్ రెడ్డి గారి సహాయం 2లక్షలు వ్యయంతో ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు....

ఎమ్మెల్యే కి వార్డు కౌన్సిలర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ..

పి ఎం సి ప్రభుత్వ అభ్యసన పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ డిజిటల్ క్లాస్(ఐ.ఎ.ఫ్. పి) దాత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసి వాటిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది..

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

నేను కూడా ఈ పాఠశాల చదువుకున్న ఇప్పుడు ఈ పాఠశాలకు వచ్చిన నాటి రోజుల గుర్తుకొస్తాయి.

స్వాతంత్ర్య భారత దేశభక్తి భావన, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొల్పే విధంగా కుల మతాలకు అతీతంగా సమున్నత స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఉన్నతాధికారులు, యువతీ, యువకులు, యావత్ తెలంగాణ సమాజం ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాలుపంచుకోని ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నాం. ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని నిలుపుకున్నున్నాం. ఎంతో మంది స్వాతంత్ర్య సమారాయోదుల త్యాగ పలితమే నేటి మన ఈ స్వేచ్ఛా నీరతి.

మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, భావి భారత పౌరులైన



విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా అని తెలపారు.

మనం ఇంతటి స్వేచ్చ స్వాతంత్ర్యాన్ని పొంది స్వారాష్ట్రంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రతి పౌరుడు అభివృద్ధి ఫలాలను పొందుతున్నామంటే స్వతంత్ర్య భరతావనికి మన త్యాగధనుల పలితమే. మనమంతా 80వ వసంతంలోకి అడుగేడుతున్న శుభ సంధర్బంలో ప్రతి ఒక్కరికి పౌరుడికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

మీరు కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలుతీసుకురావాలని కోరారు

పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, కృష్ణయ్య సార్, మాజీ వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, వేదవతి వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రామలింగేశ్వర కాంప్లే, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గోవిందు, సుదర్శన్, ధర్మ నాయుడు , శంకర్, వీరేష్, మౌలాలి, నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



**అదిలాబాద్ జిల్లా, సి కె న్యూస్ ప్రతినిధి** జిల్లా ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.

క్యాంపు కార్యాలయంలో, పోలీస్ ముఖ్య కార్యాలయం లో త్రివర్ణ పతాకాని ఎగురవేసిన జిల్లా ఎస్పీ.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది.

భావితరాలకు స్వతంత్ర పోరాట విశేషాలను తెలియజేయాలి

శనివారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మరియు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా జాతీయ గేయాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనాల నడుమ, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భావితరాల ప్రజలకు స్వతంత్ర పోరాటంలో జరిగిన విశేషాలను తెలియజేస్తూ పోరాట ప్రతిమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో తెలియజేసే విధంగా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి మౌనిక ఐపీఎస్, బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, ఎన్ వెంకట నరసయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల దినోత్సవం



- మహాత్మా గాంధీ,
- సుభాష్ చంద్రబోస్,
- ఝాన్సీ లక్ష్మీబాయి,
- సర్దార్ వల్లభాయ్ పటేల్,
- భగత్ సింగ్
- ఆలూరి సీతారామరాజు
- ఎందరో మహానుభావులు

**ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో 80 వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా గ్రామపంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అధ్యక్షతన, అంగన్వాడి కేంద్రంలో టీచర్ అధ్యక్షతన, స్నేహ యూత్ అధ్యక్షులు అధ్యక్షతన, జాతీయ జెండా పథకాన్ని ఎగరవేయడం జరిగింది, గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి మాట్లాడుతూ

ఆగస్టు 15, 1947 న మనకు వచ్చిన స్వాతంత్ర్యం వెనుక వేలాది మంది ప్రాణ త్యాగం, రక్తం, కన్నీరు ఉంది. అన్నారు ఉపాద్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, మాత్మ గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ త్యాగఫలమే స్వసంత్రం దినోత్సవం అన్నారు అన్నారు, అంగన్ వాడి టీచర్ మమత మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి జవహర్ లాల్ నెహ్రూ ఎందరో మహానుభావులు జాతీయ స్థాయి యోధులు దేశం మొత్తానికి స్ఫూర్తి,

యోధుడు పోరాటం త్యాగం

మహాత్మా గాంధీ, అహింసా సత్యాగ్రహం తో బ్రిటీష్ వారిని వణికించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం నడిపారు జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర భారత తొలి ప్రధాని. జైళ్లలో 9 సంవత్సరాలు గడిపారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 565 సంస్థానాలను కలిపి ఇనుప మనిషి అనిపించుకున్నారు, మాజీ సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి మీరు నాకు రక్తం ఇవ్వండి, నేను స్వాతంత్ర్యం ఇస్తాను అన్నారు,

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 23 ఏళ్లకే ఉరిశిక్ష పొంది ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నవ్వుతూ ఉరిపైకి వెళ్లారు, ఝాన్సీ రాణి లక్ష్మీబాయి గుర్రంపై యుద్ధం చేసి వీర మరణం పొందారు

బాల గంగాధర్ తిలక్ స్వరాజ్ నా జన్మ హక్కు అని నినదించారు, తెలంగాణ దక్షిణ భారత యోధులు

అల్లూరి సీతారామరాజు మన్యం వీరుడు ఆదివాసీలను కూడగట్టి బ్రిటీష్ పోలీస్ స్టేషన్లపై దాడులు చేశారు.

కొమరం భీమ్ జల్ జంగల్, జమీన్ కోసం పోరాడిన గిరిజన వీరుడు. గోండు రాజు

టంగుటూరి ప్రకాశం ఆంధ్ర కేసరి బ్రిటీష్ కాల్పులకు ఛాతీ అడ్డం పెట్టారు,సర్వాయి పాపన్న భూస్వాముల, నిజాం దౌర్జన్యాలపై పోరాడిన తెలంగాణ యోధుడు ఎందరో దేశం కోసం పోరాడి చరిత్ర పుస్తకాల్లో నిలిచారు అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్య గౌడ్,గ్రామ సెక్రెటరీ వెంకటేశం, వార్డ్ మెంబర్ చంద్రశేఖర్ గౌడ్, కలమ్మ, ఉపాధ్యాయురాలు, వినోద, సంతోషరాణి, అంగన్ వాడి టీచర్ మమత, ఆశ వర్కర్ లక్ష్మి, ఏపిసి చైర్మన్ శివలక్ష్మి, గ్రామ పెద్దలు, కొండి స్వామి, స్నేహయూత్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్, యువకులు, శివ, గణేష్, బాలరాజు, వివిధ యూత్ సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు,

## 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు సింజంట ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం

- బహుమతులు డొనేషన్






**ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట (చిన్న శంకరంపేట)** జంగారాయి గ్రామంలో విద్యార్థులకు ఫ్యాడ్ నోటుబుక్కులు బహుమతి.

సింజెంట ప్రవేట్ లిమిటెడ్ యాజమాన్యం 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు, జంగరాయి గ్రామంలో ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు, నోట్ బుక్ లు, అంగన్వాడి పిల్లలకు పలకలు బహుమతిగా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులు సింజంట మేనేజర్, సింజెంట సూపర్వైజర్లు, సింజెంట ఆర్గనైజర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కె. మాణిక్యం, రఘుపతి రెడ్డి, గంధం బాలపీరు, గంధం పరంజ్యోతి, జాత్రు నాయక్, గులాం ఖాదర్ ఖాన్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, జింకల హరిబాబు, జోహెబ్ హుస్సేన్, నాగన్న యాదవ్, స్టార్ రహీమ్, మహేశ్వర్ రెడ్డి, ఇమ్రాన్, నీలస్వామి, శిరీవాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కూరు సర్పంచ్ వినోద్ కుమార్‌కు ఉత్తమ అవార్డు:

**కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ప్రధానం..**




**మల్దకల్ ఆగస్టు 15:** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రం,
గ్రామ అభివృద్ధిలో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను ఎల్కూరు గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల (వేడుకల సందర్భాన్ని బట్టి మార్చుకోవచ్చు) సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ఆయన ఈ ప్రథమ బహుమతిని అందుకున్నారు.
గ్రామంలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, హరితహారం, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో ఎల్కూరు పంచాయతీ ఆదర్శంగా నిలిచింది. సర్పంచ్ వినోద్ కుమార్ నిరంతర కృషి, పంచాయతీ పాలకవర్గం, మరియు గ్రామస్తుల సహకారంతోనే ఎల్కూరు గ్రామానికి ఈ గుర్తింపు దక్కిందని అధికారులు కొనియాడారు.
కలెక్టర్ ప్రశంసలు:
అవార్డు అందజేసిన అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ, ఎల్కూరు గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ చూపిన చొరవ అభినందనీయమన్నారు. జిల్లాలోని మిగిలిన గ్రామాల సర్పంచులు కూడా ఎల్కూరును స్ఫూర్తిగా తీసుకుని గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.
గ్రామ ప్రజలందరికీ అంకితం – సర్పంచ్ వినోద్ కుమార్:
జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడంపై సర్పంచ్ వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ అవార్డును గ్రామ ప్రజలకు, తనకు సహకరించిన పంచాయతీ సిబ్బందికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో ఎల్కూరును జిల్లాలోనే నంబర్ వన్ మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధ.

## సంగం గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

- బూతు నెంబర్ల సమక్షంలో.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో బూతు నెంబర్ల సమక్షంలో 80వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు బూత్ నెంబర్ 223 మంద నరసింహ ముదిరాజ్ బూత్ అధ్యక్షులు ఉండాడి జంగయ్య,గంగపురం నరేష్,గంగపురం శ్రీను, చెక్క ఇస్తారు 224 బూత్ అధ్యక్షులు, గంగపురం భాస్కర్ గౌడ్ తాడూరు మహేందర్ భూత్ అధ్యక్షులు 221 పల్లెర్ల బాలకృష్ణ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని రైల్వే స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని రైల్వే స్టేషన్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.
స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీ వి.ఆర్.ఎల్.వి. శాస్త్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత, దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు చేసిన త్యాగాలు, భారత రైల్వే చరిత్రలో చింతకాని రైల్వే స్టేషన్‌కు ఉన్న ప్రత్యేకతను వివరించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్లు, ఎస్ఎన్‌టీ బృందం, టెలికాం బృందం, పాయింట్‌మెన్లు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి ఘనంగా గౌరవం సమర్పించారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.స్వాతంత్ర్యం దేశ ప్రజలకు పూర్తి స్వేచ్ఛను ప్రసాదించిందని, ఆ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు జీవితంలో అభివృద్ధి సాధించాలని, మంచి విలువలు, క్రమశిక్షణను పాటించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ వారికి సరైన దిశానిర్దేశం చేయాలని కరస్పాండెంట్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు దుబ్బాక వాహిని రెడ్డి, తిరుపతిరెడ్డి, ఇనుకుల్ల సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ తన్నీరు రామారావు, వైస్ ప్రిన్సిపల్ చాపలమడుగు తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**విద్యార్థినికి ఆర్థిక సహాయం**




శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో చదువుతున్న చిన్నమండవ గ్రామానికి చెందిన స్మైలీ అనే విద్యార్థిని కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ న్యాయవాది మోర్ల వంశీకృష్ణ ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన మోర్ల వంశీకృష్ణను పాఠశాల యాజమాన్యం అభినందించింది.దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు చేసినటువంటి వివిధ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## వెంకటేశ్వర నగర్ కాలనీ కమిటీ సభ్యుల సమక్షంలో 80వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

- కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి ఆధ్వర్యంలో.
- పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి.



**సీకే న్యూస్ నల్గొండ మండలం ప్రతినిధి బాల రాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో వెంకటేశ్వర నగర్ కాలనీ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు కార్యదర్శి కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామకృష్ణాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామకృష్ణాపురంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమతులతో పాటు మెమెంటోలు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన సుధా సుస్మిత, ద్వితీయ స్థానం సాధించిన తూము త్రివేణిలకు నగదు బహుమతితో పాటు మెమెంటోలు అందించారు. అలాగే 9వ, 8వ, 7వ, 6వ తరగతుల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.
ఈ సందర్భంగా శెట్టి మనోహర్ ఫౌండేషన్ సభ్యులు శెట్టి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలను సాధించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఫౌండేషన్ తరఫున ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణవేణి, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి దేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## స్వల్ప వ్యవధిలోనే 'ప్రశంసా పత్రం' అందుకున్న సర్పంచ్...

**మల్దకల్ ఆగస్టు 15:** జోగులంబ గద్వాల జిల్లా మందకల్ మండల పరిధిలోని పెద్దతండ గ్రామ సర్పంచ్ నారియనాయక్ పదవీ బాధ్యతలు స్వీకరించిన కొద్ది నెలల్లోనే పెద్ద తాండ గ్రామ సర్పంచ్ నార్య నాయక్ అద్భుతమైన పనితీరును కనబరిచి ఉన్నతాధికారుల నుండి 'ప్రశంసా పత్రం' అందుకున్నారు.
సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన తాండలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, మరియు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన పడుతున్న నిరంతర శ్రమను, నిబద్ధతను గుర్తించిన అధికారులు ఈ గౌరవాన్ని అందజేశారు. స్వల్ప కాలంలోనే ఈ గుర్తింపు సాధించడం పట్ల తాండ ప్రజలు మరియు తోటి ప్రజాప్రతినిధులు సర్పంచ్ నార్య నాయక్‌కు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



### గ్రామ సర్పంచి సలిగంజి పృద్వి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న గోపరాజుపల్లి గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ దగ్గర 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసినారు, మీడియా ద్వారా గ్రామ అభివృద్ధి ని ఎలా చేయాలి, స్కూల్ అభివృద్ధిని ఎలా చేద్దాము అనే విషయాన్ని గ్రామ ప్రజల సమక్షంలో మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు గంగారపు ఆదాం ప్రథమ వర్ధంతి



**సి.కే న్యూస్ ఆగస్టు 15 శనివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** గంగారపు ఆదామ్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా రోమన్ క్యాథలిక్ ఆంతోని దేవాలయంలో పూజా కార్యక్రమంలో గంగారు కుటుంబం సభ్యులు ఏర్పాటు చేయడమైనది.ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఏలూరు పీఠాధిపతి తండ్రిగారు బిషప్ పొలిమారి జయరావు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు.
ఈ కార్యక్రమంలో ఏలూరు పీఠాధిపతి తండ్రి పోలుమారి జయరావు దేవాలయ పూజలో పాల్గొని మాట్లాడుతూ గంగారపు ఆదాం వారి అమ్మ కనుకమ్మ మా మేనత్త ఆమె భర్త గంగారపు మెట్టయ్య ధర్మసాగర్ గ్రామంలో నివసిస్తున్న వాళ్లు అప్పటి కరువు కాలంలో ఉన్నప్పుడు ఫాదర్ వాళ్లు వచ్చి వారికి రవ్వ నూనె తిండి ఇచ్చి దేవుని యందు ప్రార్థించుచుండని చెప్పుతూ వారికి ఆనాడు రోజులలో వీరి ఇంటి వద్దనే ఒక క్రైస్తవ మందిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఆదివారము దైవ భక్తిలో ఉండేటట్లు చేసిన విధానం ఆధారంగా వారి కుమారుడైన గంగారపు ఆదాము , గంగారపు శాంతమ్మ తూచా తప్పకుండా పూజా కార్యక్రమంలో పాల్గొనేటువంటి వారి కుటుంబాలలో ఇతర కుటుంబాలలో శాంతి ప్రేమ సహనం, కరుణ, దయ అనే గుణాలతో జీవిస్తూ కుటుంబంలోని వారి పిల్లల్ని అదేవిధంగా పెంచారు. అటువంటి గంగారపు ఆదాము కుటుంబంను ఆదర్శంగా తీసుకొని మన కుటుంబాలలో మనం అలా మెదలాలి ఈ కాలంలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలు దైవభక్తితో ఉండాలి ఆనాటి కాలంలో జరిగిన అంశాలను ముగింపు పలికే విధంగా ఉండాలి మంచి మార్గమైన కథలు తల్లిదండ్రులు పిల్లలకు నేర్పిస్తే ఇప్పటి జనరేషన్ పిల్లలు పక్కదారి పోకుండా మంచి మార్గమున నడుస్తారు ఇట్టి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలి గంగారపు ఆదాం కుటుంబంలోని సభ్యులు ముగ్గురు ఆడపిల్లలు, ముగ్గురు మగ పిల్లలు వారి కుటుంబాలలో కూడా దేవుని యందు భక్తితో ఉన్నారు.కాబట్టి ఈ కాలంలో కూడా వారికి ఎటువంటి కష్టం వచ్చిన వారు తట్టుకొని ముందుకు సజావుగా సాగుతున్నారు.ఆదాం కూతుర్లు, అల్లుండ్లు, వారి సంతానం, కొడుకులు, కోడండ్లు సంతానం ఎల్లకాలం కొనసాగుతుంది అంటే అది దేవుని యందు భయభక్తులుగా ఉండడం.ఈ కార్యక్రమంలో ఏలూరు పీఠాధిపతి తండ్రి పొలిమారి జయరావు, ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయం విచారణ గురువు ,వివిధ గ్రామాల్లో ఉన్న విచారణ గురువులు, బంధువులు ధర్మసాగర్ గ్రామ ప్రజలు, యువతీ యువకులు, పాస్టర్ గంగారం కమలాకర్, పునీత అంతోని వారి దేవాలయం మాచర్ల ఏలియా గాయక బృందం పాటలు పాడి ప్రజల హృదయాలను దేవుని యందు మలచినారు.

### సంగం భీమిలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.






**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో భీమిలింగేశ్వర స్వామి దగ్గర ఈరోజు బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు, మరియు గ్రామపంచాయతీ దగ్గర 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బూతు నెంబర్ల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, మంద నరసింహ ముదిరాజ్,పల్లెర్ల బాలకృష్ణ, బూత్ అధ్యక్షులు ఉండాడీ జంగయ్య, గంగాపురం శ్రీను, పబ్బతి శేఖర్ ,లింగస్వామి ఇఫ్తారి, నరేష్ బండియాల మల్లేశం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారిగా బత్తుల కార్తీక్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.

చింతకాని: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా చింతకాని మండలంలోని జగన్నాథపురం రైతు వేదికలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బత్తుల కార్తీక్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పురస్కారం లభించింది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేతుల మీదుగా బత్తుల కార్తీక్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రైతులకు వ్యవసాయ శాఖ పథకాలు, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్‌ను వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ధనసరి పుల్లయ్య ,రైతులు అభినందించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని కార్తీక్ తెలిపారు.

## ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా జి. మల్లయ్యకు అవార్డు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ: ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్యకు ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు లభించింది. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా అవగాహన వంటి అంశాలపై చైతన్యం కల్పించడంలో మల్లయ్య చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నవీన్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మల్లయ్యను అభినందించారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తానని మల్లయ్య తెలిపారు.

అదేవిధంగా ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్--475 జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న జి. మల్లయ్యకు ఈ అవార్డు లభించడం పట్ల ఖమ్మం జిల్లా కమిటీ లెక్చరర్లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చినమండవ గ్రామపంచాయతీ ఆఫీసులో ఏర్పాటు చేసిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రావు గారు . ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారులిఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగిరాల మాధవి,వార్డు మెంబర్ రామారావు , బేబీ రాణి , రమణమ్మ ,అనిల్ కుమార్,కిరణ్ కుమార్, కళ్యాణి , భద్రమ్మ,కవిత, వెంకట రాములు , పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆశ,అంగన్వాడీ, గ్రామ దీపిక, ఉపాధి హామీ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## అర్ధరాత్రి కూడా ఆడపిల్ల ఇంటికి వచ్చిన నప్పుడే నిజమైన స్వతంత్రం అని గాంధీ అన్నారు,

- ఇప్పుడు పగలు కూడ ఆడపిల్లకు రక్షణ లేదు
- అంగన్ వాడి టీచర్ మమత

ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ పొలంపల్లి అంగన్ వాడి కేంద్రంలో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగన్ వాడి టీచర్ అధ్యక్షతన నిర్వహించి జాతీయ పథకాన్ని ఎగరవేశారు ఎందరో మహానుభావుల ఈ త్యాగపలమే స్వతంత్ర దినోత్సవం, వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ మాట్లాడుతూ చిన్నారులపై, ఆడవారిపై, అత్యాచారాలు జరగనప్పుడే అసలైన స్వాతంత్ర్యం అని,

కేవలం జెండా ఎగరడం, స్వాతంత్ర్యం కాదు అని

మహాత్మా గాంధీ, భగత్ సింగ్, రాణి లక్ష్మీబాయి లాంటి వాళ్లు పోరాడింది దేని కోసం భయం లేని భారతదేశం కోసం.

ఈరోజులలో ఒక తల్లి తన కూతుర్ని రాత్రి 8 గంటల తర్వాత బయటికి పంపడానికి భయపడుతుంటే,

ఒక పాప పాఠశాల కు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు,

ఇది సంపూర్ణ స్వాతంత్ర్యం ఎలా అవుతుంది,బ్రిటీష్ వాళ్ల బానిసత్వం పోయింది, కానీ భయం యొక్క బానిసత్వం ఇంకా మిగిలి ఉంది. ఆడవారిపై ప్రతి 1 నిమిషానికి ఒక మహిళపై రేప్ కేసు నమోదవుతుంది,

అసలైన స్వాతంత్ర్యం అంటే ఏమిటి

బ్రిటీష్ నుంచి వచ్చిన స్వాతంత్ర్యం

మనం సాధించాల్సిన స్వాతంత్ర్యం

విదేశీ పాలన లేదు భయం లేని రాత్రులు ఉండాలి

మన ప్రభుత్వం ఉంది పాఠశాల ఆట స్థలం సురక్షితంగా ఉండాలి అంటే

జెండా మన చేతిలో ఉంది,

నిజమైన స్వతంత్రం అంటే 1947 ఆగస్టు 15 న వచ్చింది, కానీ నిజమైన స్వతంత్రం అనేది, మన చెల్లి, మన కూతురు అర్ధరాత్రి 12 గంటలకు ఒంటరిగా ఇంటికి వచ్చినప్పుడు నిజమైన స్వతంత్రం వస్తుంది,అని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష, వినోద, వార్డ్ మెంబర్ చంద్రశేఖర్ గౌడ్, కలమ్మ, ఆశవర్కర్ లక్ష్మీ, సిఏ రోజా,మాజీ సర్పంచ్ కొండి మల్లేశం గ్రామ పెద్దలు కొండి స్వామి,యూత్ సభ్యులు శ్రీనివాస్, శివ, గణేష్, బాలరాజు, బాలకృష్ణ, శ్రీకాంత్, శ్రీకాంత్,రామలింగం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



## రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ సర్కార్ మార్క్..

- పాలేరు పురోగతిలో పొంగులేటి ప్రస్థానం!
- మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : ప్రజాక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు స్థాయి పాలన అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### సంక్షేమ శకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.

### పొంగులేటి నాయకత్వంలో సరికొత్త శకం..

### రికార్డు స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు!

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ పాలనతో దూసుకుపోతున్నారని నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే 'ఇందిరమ్మ ఇండ్లు', భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే 'భూభారతి' పథకాలను పొంగులేటి తన సమర్థవంతమైన నాయకత్వంతో దిగ్విజయంగా పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు.



ముఖ్యంగా పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ సౌకర్యాలతో పాటు విద్యా, వైద్య రంగాలకు ఊపిరిపోస్తూ నియోజకవర్గ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేశారని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకోవడం పొంగులేటి దార్శనికతకు నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి శివదేవి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రతిభా రెడ్డి, షాహెలా జావేద్, మద్ది మల్లా రెడ్డి, మంగీలాల్, అర్వపల్లి శివకుమార్, లింగాల రవికుమార్, శ్రీకళా రెడ్డి, తిరుపతమ్మ, రమాదేవి, పద్మజా రెడ్డి, పద్మ, దుంపల రవి, ప్రతాపనేని రఘు, బట్టపోతుల సతీష్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ






ఆగస్ట్ 15(సిటీ న్యూస్) ప్రతినిధి : మధిర మండలం కాజీ పురం గ్రామం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖాజీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి ఆయేషా కమాల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్మల్ ,సెక్రెటరీ శ్రీమతి అర్చన , వార్డ్ మెంబర్లు, మజీద్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ , పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్,అంగన్వాడి కార్యకర్త, మరియు గ్రామ పెద్దలు మొదలు వారు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని మహిళ మృతి



ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట గ్రామ శివారులో లే-బై రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీ కోటడంతో మహిళ మృతి చెందిన సంఘటన మాసాయిపేట లో చోటుచేసుకుంది,చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ప్రకారం మసాయిపేట్ మండల పరిదిలోని, పులిగుట్ట తండాకు చెందిన మాలోతు మన్ని (40) అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వాహనం ఢీకొనగా ప్రాణాలు కోల్పోయిందని,పోలీస్ లు తెలిపారు,మృతురాలి భర్త మాలోతు వాసురాం ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోస్టు భర్తీలో పైరవీల పర్వం?




- నియామకంపై అనుమానాలెన్నో!
- గార్లఒడ్డులో దేవస్థానం నియామకంపై దుమారం
- నియామకం గుట్టు విప్పాలంటున్న గ్రామస్తులు
- స్థానికేతరుడికి జూనియర్ అసిస్టెంట్ పోస్టు కట్టబెట్టారంటూ గ్రామస్తుల ఆరోపణలు.. విచారణకు డిమాండ్

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 15: ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామానికి సంబంధంలేని వ్యక్తిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నియామక ప్రక్రియపై గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు.

కారేపల్లి నివాసి ఏ. శ్రీనివాస్‌ను జూనియర్ అసిస్టెంట్‌గా నియమించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో అర్హులైన వారు ఉన్నప్పటికీ స్థానికేతరుడికి అవకాశం ఎలా కల్పించారని వారు ప్రశ్నిస్తున్నారు. నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్, అర్హతలు, ఎంపిక విధానం, ఉత్తర్వులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నియామకంపై శ్రీనివాస్‌ను ప్రశ్నించగా, తాను బట్టి, వైరా ఎమ్మెల్యే మనిషినని చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై శ్రీనివాస్, ఎమ్మెల్యే వర్గం నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది.

ఇదిలా ఉండగా, ఈ నియామకం వెనుక పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై తమకు స్పష్టమైన ఆధారాలు లేవని, అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు. దేవస్థానం వంటి ప్రజా విశ్వాసంతో ముడిపడిన సంస్థలో ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా జరగాలని గ్రామస్తులు పేర్కొన్నారు. నియామక ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నియామకాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి వివరాలను వెల్లడించాలని కోరారు.

## డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాఖ భవన్లో జరిగిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... పార్టీలు ఏవైనా ప్రజల కోసం పని చేయాలని, అధికారిక కార్యక్రమాల్లో పార్టీలను లాగకుండా, వివక్ష లేకుండా అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. బోథ్ నియోజకవర్గం మారుమూల గిరిజన ప్రాంతం కాబట్టి రేషన్ డీలర్ల షాపుల సర్వే నిర్వహించి నియోజకవర్గంలో మరి కొన్ని డీలర్ షాపులు పెంచి ప్రజలకి సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా మరికొందరి రేషన్ కార్డుల్లో సవరణలో ఉన్నాయని వాటిని సైతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యం తినని వారు బియ్యం తీసుకోవద్దని కానీ అది బయట విక్రయించొద్దని సూచించారు

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన టాపర్లకు బహుమతి ప్రధానం.

బహుమతి దాత ఏలే చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15..ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోకరం గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎలే చంద్రశేఖర్ అన్నగారి ఆధ్వర్యంలో 2026 సంవత్సరపు గాజ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది.
విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను గుర్తించి అందించిన ఈ నగదు ప్రోత్సాహకం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమంలో రమేష్, మల్లేష్, ధనయ, రాము, కృష్ణ, శ్రీశైలం, భాషయ్య, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పెద్దలు వార్డు నెంబర్లు పాల్గొన్నారు

## వెలువర్తిలోరక్తదాన శిబిరం

-హాజరైన సీఐ, ఎంపీడీవో, ఎస్సై





సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం మహా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట సీఐ రవి, స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ వెలువర్తి గ్రామంలో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అదేవిధంగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడే 32 మంది రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సమాజానికి అవసరమయ్యే ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ వచ్చే తరం యువతకు ఆదర్శప్రాయంగా ఉండాలని అభినందించారు. ఈ రక్తదాన శిబిరాన్ని యాదాద్రి తలసేమియా బ్లడ్ సెంటర్ భువనగిరి, యశోద హాస్పిటల్ మలక్ పేట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గౌరవాధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, బూడిద రాజు, ఉపాధ్యక్షులు వేముల మణికాంత్, ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, కార్యదర్శి మల్లం మహేష్, మల్లం భాను, బుడిగె బాలకృష్ణ, ఇంజమూరి శేఖర్, కూచిమల్ల శ్రీకాంత్, ఎడవల్లి విజయ్, కూచిమల్ల నాగేంద్ర, కోశాధికారి మల్లం సాయి, సంస్కృతి కార్యదర్శి మల్లం వెంకటేశం, బూడిద కిషన్ కూచిమల్ల కుమార్, సహాయకార్యదర్శి కలుకూరి మహేష్, సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, సెక్రటరీ జి. గిరిబాబు, మాజీ యూత్ అధ్యక్షులు ఎడవల్లి నరసింహ, బైరు సైదులు, తుమ్మల వెంకటరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల, కలుకూరి రాములు, కాసుల పెద్దలు, చెవ్వ వెంకటేశం, నానమాల ఉప్పలయ్య, గుండు శేఖర్, కలుకూరి లక్ష్మణ్, ఎల్లయ్య, బూడిద బిక్షం, మల్లం హరిప్రసాద్, ఎడవల్లి జయప్రకాష్, శామల కొండల్ రెడ్డి, చెవ్వ మధు, చెముడాల మల్లేష్, బూడిద రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కాలువపై 'సీకే న్యూస్' కథనానికి స్పందన..

**అధికారులు స్పందించడంతో మరమ్మతులు..**
**రైతులకు ఇబ్బందులు తొలగింపు**

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 15: ఏన్కూర్ మండల పరిధిలోని సీతారామ ఎత్తిపోతల పథకం కాలువలో సైడ్ సీసీ పనులు దెబ్బతినడంపై 'సీకే న్యూస్'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కాలువ వద్ద ఏర్పడిన సమస్యలను పరిశీలించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి అవసరమైన పనులను పూర్తి చేశారు. కాలువలో నీటి ప్రవాహం కారణంగా దెబ్బతిన్న సైడ్ సీసీ ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టడంతో పాటు, బలహీనంగా ఉన్న ప్రాంతాలను పటిష్ఠం చేసినట్లు అధికారులు తెలిపారు. రైతులకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులను కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.
కాలువ నిర్మాణంలో నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. భవిష్యత్తులో నీటి ప్రవాహం పెరిగినా కాలువ గట్లు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.
సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా వార్త ప్రచురించడంతో స్పందించి పనులు పూర్తి చేయడంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలువ పనులపై ఇకముందు కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, చిన్నపాటి లోపాలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.




అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి.....80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, డా.బి.ఆర్.అంబేద్కర్ మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.
పాల్గొన్న క్యాంపు కార్యాలయ సీసీలు కార్తీక్, యాసిన్, ఇతర సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు.



## దేశభక్తి స్ఫూర్తితో శ్రీవిద్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య వేడుకలు...




సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,భద్రాచలంలోని శ్రీవిద్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ్య వేడుకలను ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.
పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఐక్యత, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, దేశం పట్ల గౌరవం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. వేడుకలను విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు.పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.
ఈ కార్యక్రమంలో హలీమ్ ఖాన్, జోనల్ ఇన్‌చార్జి చి. సాయి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడాకారులు ముందంజలో ఉండాలి

**స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి**
**ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :ఎనిమిదవ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026తో పాటు రానున్న అన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. ఏ. సోనీ బాలాదేవి ఆకాంక్షించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం ఎల్‌బీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ఏ. సోనీ బాలాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రానున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026లో తెలంగాణ క్రీడాకారులు అన్ని విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని ఆమె అన్నారు. అలాగే భవిష్యత్తులో జరిగే అన్ని క్రీడా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో రాణించి రాష్ట్ర ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.క్రీడల్లో ప్రతిభను గుర్తించి, క్రీడాకారులను ప్రోత్సహించడంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎల్లప్పుడూ ముందుంటుందని డా. సోనీ బాలాదేవి తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, సహకారం అందిస్తూ వారి ప్రతిభను మరింతగా వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనిత, డిప్యూటీ డైరెక్టర్లు రవితేజ, రవీందర్, శ్రీనివాస్, అశోక్ కుమార్, ఇంజనీర్ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ శిరీష, అసిస్టెంట్ డైరెక్టర్లు కే.ఆర్. బట్టార్, అశ్విని దడ్వే, ఇతర అధికారులు, సిబ్బంది, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లోని ప్రథమ వర్ధంతి, గంగారపు ఆదాం శాంతమ్మ ఫౌండేషన్ ఆవిష్కరణ,




సి కె న్యూస్ ఆగస్టు 15 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
గంగారపు ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ ఇనాగరేషన్ ప్రారంభోత్సవాన్ని ఏర్పాటుచేసిన గంగారపు విజయ్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పీఠాధిపతి తండ్రి పోలుమారి విజయరావు, వరంగల్ పీఠాధిపతి విజయ్పాల్ రెడ్డి హాజరై ,గంగారపు ఆదాం ప్రథమ వర్ధంతి చిత్రపటానికి పూలమాలలు వేసినారు.
తదనంతరం ఏలూరు పీఠాధిపతి తండ్రి పోలుమారి విజయ రావు, వరంగల్ పీఠాధిపతి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, గంగారపు ఆదం శాంతమ్మ కుటుంబాన్ని ఉద్దేశించి తండ్రికి తగ్గ తనయులుగా, తండ్రి తల్లి అడుగుజాడల్లో నడుస్తూ, తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి పేరు మీద ఇటువంటి మంచి కార్యక్రమం చేయడం ఎంతో శుభ సూచిక ప్రతి క్రైస్తవ బిడ్డ తల్లిదండ్రులను గౌరవించాలి, వారి సూచనల మేరకు నడుచుకోవాలి, ఇతరులకు సహాయం చేయాలి, ఇలా ఆలోచించే వారి సంఖ్య ఈ కాలంలో చాలా తక్కువ అటువంటి వారిలో అజయ్ కుటుంబ సభ్యులు తల్లిదండ్రి గౌరవాన్ని నిలబెడుతూ వారి అడుగు జాడల్లో నడుస్తూ వారు చూపించిన మార్గాన మంచి పనులు చేస్తూ ఉన్నారు. వీరి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి యువత ముందుకు సాగాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ లోని వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులు క్రైస్తవ ప్రజలు, ఫాదర్లు, సిస్టర్లు పాల్గొన్నారు.

# జాతీయ జెండాతో స్విమ్మర్ల వినూత్న దేశభక్తి

సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని జీఎంసీబీ ఆక్వాటిక్స్ కాంప్లెక్స్‌లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన స్విమ్మర్లు వినూత్న రీతిలో తమ దేశభక్తిని చాటుకున్నారు.స్విమ్మింగ్ పూల్‌లో నిత్యం శిక్షణ పొందుతున్న యువ స్విమ్మర్లు జాతీయ జెండాను పూల్‌లో ప్రదర్శిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేశభక్తిని చాటుతూ యువ స్విమ్మర్లు చేసిన ఈ వినూత్న కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి, అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు యువ స్విమ్మర్లను అభినందించారు. దేశభక్తిని చాటుతూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



# అర్హులకే సంక్షేమ ఫలాలు అందాలి...

- అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు...
- పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం...
- ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15,** కొత్తగూడెం: అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలకుండా, అనర్హులకు ప్రభుత్వ ఉచిత పథకాల ప్రయోజనాలు అందకుండా చూడాలని సూచించారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందించి, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి తిరిగి అందించి, నిజమైన పేదలకు అవకాశం కల్పించాలని కోరారు.

పేద కుటుంబాలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే పిల్లలను ఉన్నత విద్య చదివించాలని సూచించారు. విద్య ద్వారానే పేద కుటుంబాలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగగలవన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో పాటు ఏకలవ్య, కస్తూర్బా, గురుకుల పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రహదారులు, రైల్వే, సాగునీరు, పరిశ్రమలు, విద్య, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగూడెం బైపాస్‌కు రూ.420 కోట్లు మంజూరు చేశామని, విమానాశ్రయ ఏర్పాటుకు ఫిజిబిలిటీపై కేంద్రంతో చర్చిస్తున్నామని చెప్పారు. పాండురంగాపురం--మల్కాన్‌గిరి రైల్వే లైన్‌తో జిల్లాకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణను వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు.

### 3.14 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 3,14,308 లామినేటెడ్ స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. కొత్తగూడెం 86,001, పినపాక 76,321, భద్రాచలం 41,291, అశ్వారావుపేట 65,484, ఇల్లెందు 45,211 కార్డులు జారీ చేసినట్లు వివరించారు. స్మార్ట్ కార్డులతో లబ్ధిదారుల వివరాలు పారదర్శకంగా నమోదవుతాయని తెలిపారు.

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మేయర్ గణేష్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, అధికారులు, ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిబద్ధతకు నిదర్శనం.. బొల్లి వెంకటరాజుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15,** విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావం కనబరుస్తూ ప్రజలకు సేవలందిస్తున్న బొల్లి వెంకటరాజుకు జిల్లా స్థాయి 'ఉత్తమ ఉద్యోగి' అవార్డు లభించింది. వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఎన్ పి డి సి ఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల సేవలు సమాజ అభివృద్ధిలో కీలకమన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజల పట్ల సేవాభావం, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చూపిన చొరవకు గుర్తింపుగా వెంకటరాజుకు ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు.అవార్డు అందుకున్న వెంకటరాజును తోటి ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు. ఆయన అంకితభావానికి, నిరంతర శ్రమకు ఈ పురస్కారం దక్కిన గౌరవమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ద

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్...



**మల్దకల్ ఆగస్టు 15:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల నేతివానిపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా. దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు సర్పంచ్ పద్మా వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ చేరిన గ్రామ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా వెంకటేష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని, నీతువానిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు, గ్రామస్తులకు సర్పంచ్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## పవనంపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు...



**మల్దకల్ సి కె న్యూస్ ఆగస్టు 15 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పవనంపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి ఆంజనేయులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రత్యేకంగా పాల్గొని, సర్పంచ్‌తో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం నాడు జరిగినాయి ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి నివాళులర్పించడం జరిగినది అనంతరం త్రివర్ణ పతాకాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ ఎగరవేసినారు ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ కార్యదర్శి చల్లా కృష్ణారావు ట్రెజరర్ కొండ దుర్గా శంకర్ మరియు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు వేములపల్లి సూర్యనారాయణ పెనుగొండ రామారావు కొండా లక్ష్మి శంకర్ నాగు బండి శివకుమార్ కామేశ్వరరావు మురళి యాద నరసింహారావు వెంకట్రావు గుర్రం శివాజీ కొండా ఉమా శంకర్ గుండా శీను గుండా రామయ్య తల్లాడ మురళీకృష్ణ నాగు బండి భాస్కరరావు బిజ్జాల రమాదేవి దేవిశెట్టి వినోబా యాదా నాగబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రజల సౌకర్యమే నా లక్ష్యం. గ్రామ సర్పంచ్ లింగస్వామి.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న లింగరాజుపల్లి గ్రామానికి వచ్చే ప్రధాన బాటలో ఇరువైపులా పెరిగిన చెట్లతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో,మన సర్పంచ్ బోడిగే లింగస్వామి జేసీబీ సహాయంతో వాటిని తొలగించి రహదారిని సౌకర్యవంతంగా మార్చడం జరిగింది.

ప్రజా సేవలో మరో ముందడుగు... అభివృద్ధి వైపు మన గ్రామం.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

**మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు నూతన తార్ కారు ప్రారంభోత్సవలో పాల్గొని, యజమానికి శుభాకాంక్షలు తెలిపారు....

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- రెపరెపాలాడిన మువ్వన్నెల జెండా
- ఎగరేసిన సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి



**ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పొలంపల్లి లో సర్పంచ్ అధ్యక్షతన మువ్వన్నెల జెండా రేపరేపాలడింది, సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలో అనేకమైన ఇబ్బందులు ఉన్నాయని హెడ్మాస్టార్, శ్రీనివాస్ సర్పంచ్ కు తెలిపారు, ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ సొంత నిధులతో గ్యాస్ సిలెండర్ తో పాటు స్టవ్ అందజేశారు, అందుకు గాను ఉపాధ్యాయులు శ్రీనివాస్ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని శాలువతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, వార్డ్ మెంబర్ చంద్రశేఖర్ గౌడ్, కలమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వినోద, సంతోషరాణి, అంగన్ వాడి టీచర్ మమత, ఆశ వర్కర్స్ లక్ష్మీ,మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, శివలక్ష్మీ, సిఏ రోజా, వివిధ యూత్ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు,

## మిరుదొడ్డి యూవతి పీజీ ఎంట్రెన్స్ లో ఉత్తమ ర్యాంక్.

ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ లో సత్తా చాటిన జ్యోతి, ఐదవ ర్యాంక్ సాధించిన


TG CPGET – 2026
కాకతీయ విశ్వవిద్యాలయం
KAKATIYA UNIVERSITY
Warangal - 506009, Telangana, India
RANK CARD
Ticket No. : 63086820059
KONDA JYOTHI
KONDA SRINIVAS
M.Sc. Computer Science
Disability (PH) : NO
65
QUALIFIED
5
Five
Convener

**ఆగస్టు 15 (సీ కే న్యూస్) చేగుంట :** మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కొండ జ్యోతి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ లో మిరుదొడ్డి గ్రామానికి చెందిన కొండ జ్యోతి ఎంఎస్సీ కంప్యూటర్ సైన్సులో 5వ ర్యాంక్ సాధించి గ్రామానికి మండలానికి గర్వకారణంగా నిలిచింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన జ్యోతి చదువుకు పేదరికం అడ్డు కాదు అని పీజీ ప్రవేశ పరీక్షలో సత్తా చాటి తల్లిదండ్రులకు అధ్యాపకులకు కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామంలో మేధావి సంఘ నాయకులు గ్రామ పెద్దలు జ్యోతిని అభినందించారు .

## పందిళ్ళపల్లి గ్రామపంచాయతీలో మరియు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.




**సీకే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మండల పరిధిలోగల పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను సర్పంచ్ వత్సవాయి పద్మ ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ విలువలను వివరించారు.దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల కల్పన , మాజీ జడ్పిటిసి సభ్యులు వత్సవాయి జానకి రాములు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ,వార్డు సభ్యులు హై స్కూల్ ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు,గ్రామస్థులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చార్ల గార్లపాడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**మల్దకల్ ఆగస్టు 15:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని చార్ల గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జీ. రాముడు, పంచాయతీ సెక్రటరీ ప్రభావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

గ్రామ సర్పంచ్ జీ. రాముడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పంచాయతీ సెక్రటరీ ప్రభావతి తో కలిసి జెండాకు వందనం చేశారు.

స్థానిక ప్రజలు, వార్డు సభ్యులు జాతీయ గీతాన్ని ఆలపించారు.

ప్రసంగాలు – ముగింపు:

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను సర్పంచ్ జి. రాముడు కొనియాడారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సి కె న్యూస్ వలిగొండమండలం ప్రతినిధి బాలరాజు ఆగస్ట్ 15. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గుర్రం ధనలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. రోటరీ సన్రైజ్ సభ్యులు కలుకూరి స్వామి ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ బోట్ల సంపత్ కలుకూరి వెంకటేష్ ల సహకారంతో విద్యార్థులకు 40 బెంచీలు దాతలు బొడ్డు వెంకటరమణారెడ్డి విద్యార్థులకు యూనిఫామ్ బూట్లు వాటర్ ప్లాంట్. చేవ్వ కృష్ణ పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులు మారోజు అక్షర.ఎడవెల్లి జస్వంత్ లకు సర్టిఫికెట్స్ రూ 5000 చొప్పున బహుమతులను అందజేశారు ఉపాధ్యాయుల బృందం దాతలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుద

## చిన్న మండవ గ్రామంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు -- విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైళ్ల పంపిణీ.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన పదవ తరగతి ఉత్తీర్ణులై, ఇంటర్మీడియట్ కోర్సులలో చేరుతున్న విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు తమ విద్యా సంబంధిత సర్టిఫికెట్లు, ముఖ్యమైన పత్రాలను భద్రపరుచుకోవడానికి వీలుగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు ఉచితంగా ఫైళ్లను అందజేశారు ఆ ఫైళ్లను పర్చగాని ఏడుకొండలు విద్యార్థులకుడ వారి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సర్పంచ్: శ్రీ పర్స రామచంద్ర రావు ఉప సర్పంచ్: శ్రీమతి మాధవి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు: శ్రీ పర్చగాని వెంకట్రాములు గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎవీ): శ్రీ జెట్టి రాంబాబు
వార్డ్ మెంబర్: శ్రీ గుండ్ల బేబీ రాణి, శ్రీ కాశిమాల సరిత, శ్రీ శామకూరి రామారావు
ముఖ్య నాయకులు ఛ గ్రామ పెద్దలు: పర్చగాని ఏడుకొండలు పర్చగాని వీరబాబు మరీదు నరేష్ ఇతర సభ్యులు: పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు. సందేశం: విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింతగా రాణించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు ఆకాంక్షించారు. చదువుతో పాటు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సంక్షేమంలో విశేష సేవలు.. కొత్త వెంకటేశ్వరరావుకు ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా అవార్డు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఖమ్మం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా కొత్త వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.
వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి వెంకటేశ్వరరావు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా పదో తరగతిలో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించడంలో ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా కొత్త వెంకటేశ్వరరావును ఎంపిక చేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైతులకు యూరియా డిఏపి పంపిణీ చేసిన నూతన చైర్మన్

- మేకగూడా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిరక్షరాస్యులైన రైతుల కోసం ప్రత్యేక బుకింగ్ కౌంటర్ ఏర్పాటు..
- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన చైర్మన్ అంబటి ప్రభాకర్..
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పది టన్నుల డిఏపి పంపిణీ..
- కృత్రిమ కొరతపై డీలర్లకు హెచ్చరిక

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 15
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మేక గూడా ప్రాథమిక వ్యవసాయ కేంద్రం నుండి యూరియా కొనుగోలు విషయంలో నిరక్షరాస్యులైన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ అంబటి ప్రభాకర్ పరిష్కారం చూపారు. డిజిటల్ యాప్ విధానంలో యూరియా, డీఏపీ బుకింగ్ చేసుకోవలసి ఉండగా చాలామంది రైతులు వాటిని పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొదటిరోజు ప్రమాణ స్వీకారం సందర్భంగా సమస్యను గుర్తించిన చైర్మన్ ఇందుకు పరిష్కార మార్గాన్ని అన్వేషించారు. స్మార్ట్ ఫోన్ లేని చాలామంది రైతులు, స్మార్ట్ ఫోన్ ఉన్నా .. దానిని వినియోగించడం రానివారి కోసం పిఎసిఎస్ కేంద్రంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశారు. యూరియా, డిఏపి బుకింగ్ చేయాలనుకునేవారు కౌంటర్ వద్ద సిబ్బందికి తమ ఫోను, పంట వివరాలను తెలియజేస్తే ఆయనే బుకింగ్ చేసి ఇస్తున్నారు. కాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పది టన్నుల డిఏపి పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా చైర్మన్ వివరించారు.
మాటు వేసిన డీలర్లు.. : అంబటి
యూరియా కొనుగోలుకు డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడంతో అది కొంత మేర మాత్రమే రైతులకు ప్రయోజనకారిగా ఉంది. చాలామందికి డిజిటల్ విధానానికి దూరంగా ఉండటంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. మేకగుడ పిఎసిఎస్ కేంద్రంలో డి ఏ పి కొరత తీవ్రంగా ఉందని రైతులు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తెలియజేశాను. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా 40 టన్నుల యూరియా, 30 టన్నుల డిఏపి మంజూరు చేయించాము. డిజిటల్ యాప్ విధానంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా బుక్ చేసుకునే వెసులుబాటు ఉండటంతో ఈ పిఎసిఎస్ కు వచ్చిన కోటాను ఇతర ప్రాంతాలకు చెందిన వారు బుకింగ్ చేసుకుంటున్నారు. ఇందులో చాలామంది డీలర్ల హస్తం కూడా ఉన్నట్లు అనుమానంగా ఉంది. స్టాక్ వచ్చిన వెంటనే బినామీ పేర్లతో కొల్లగొట్టేందుకు డీలర్లు మాటు వేసినట్లు కొందరు రైతులు నా దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం రూ 1350 కి అందించే డి ఏ పి బహిరంగ మార్కెట్లో రూ. 1800 నుంచి రూ. 2100 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీనిపై త్వరలో ఎమ్మెల్యే గారితో చర్చించి, సమస్యకు పరిష్కారం చూపుతాను. రైతుల రూపంలో అక్రమాలకు పాల్పడే వారి చిట్టాను విజిలెన్స్ కమిషన్కు అందజేస్తానని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.








దశలవారీగా డి ఏ పి పంపిణీకి వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులతో కలిసి సన్నాహాలు చేస్తున్నాను.

# చింతకాని గ్రామ పంచాయితీ కార్యాలయం లో 80వ స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల కేంద్ర గ్రామ పంచాయితీ కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని స్వతంత్ర సమరయోధుల ఫోటోలకు పూలు వేసి కొబ్బరికాయ కొట్టి జెండా ఎగరవేసిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.
మనోహర్ బాబు మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే ఈరోజు మనకు స్వతంత్రం తీసుకొని వచ్చింది. ఎంతో గొప్ప సంస్కృతి ఉన్న మన భారతదేశంలో మనం జన్మించడం మన అందరి సుకృత పుణ్యమని, అందరు కలిసి మెలసి సోదరాబావంతో జీవించాలని అన్నారు
ఈ కార్యక్రమం లో సెక్రటరీ రమేష్ బాబు ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, ఫిల్డ్ అసిస్టెంట్ తలారి వేణు,వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, పొనుగోటి బాబు, రహీమ్ తుల్లా, గంధసిరి లలిత, గ్రామ నాయకులు,జానిమియా, కోలా నాగేశ్వరావు, బండి ప్రసాద్,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# సమరయోధులు సాధించిన జెండ ఎగరాలి మన గుండెల నిండా

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..
- ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, కాలనీలో ఎగిరిన జెండా..
- ప్రధాన ఆకర్షణగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి..
- అధికారికంగా జెండా ఎగురవేసిన ఆర్డీఓ సరిత, డిసిపి శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం తదితరులు.

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 15
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం సమరయోధులు రెండు శతాబ్దాలకు పైగా పోరాడి సాధించిన మువ్వన్నెల జెండా రెపరెపలు ప్రతి భారతీయుడి గుండెల నిండా నిండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి తో కలిసి ఆయన జెండా వందన ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేయడంతో పాటు, పాత కాంగ్రెస్ కార్యాలయం వద్ద కూడా జెండా ఎగురవేశారు. అదేవిధంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పట్టణ నిరాశ్రయుల కేంద్రం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఫరూక్ నగర్ మహాత్మా గాంధీ విగ్రహం, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైహింద్.. జై భారత్ నినాదాలు మిన్నంటాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో డిసిపి శిరీష, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సరిత, ఏసీపి కార్యాలయంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సీతారాం, మున్సిపాలిటీలో కమిషనర్ సునీత రెడ్డి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాలు ఎగురవేశారు.

**అదే విజయమనుకుంటే పొరపాటోయి..**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎందరో మహనీయులు పోరాడి సాధించిన స్వరాజ్యం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎవరు మర్చిపోలేనిదని ఆయన గుర్తు చేశారు. ప్రాణాలను సైతం త్రుణ ప్రాయంగా భావించి స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని అన్నారు. మహనీయులు సాధించిన స్వతంత్రానికి సార్ధకత చేకూరాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. పేదరికం పోయి సంపూర్ణ దేశంగా మన దేశం సంపూర్ణంగా ఎదిగినప్పుడే మహనీయులు సాధించిన స్వాతంత్రానికి సార్ధకత చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

**పోరాటఫలమే ఇది..**

మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి..

భారత ప్రజలందరినీ ఒక వేదిక మీదికి తెచ్చి ఆనాడు మహనీయులు చేసిన పోరాట ఫలితంతోనే నేడు స్వాతంత్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎందరో మహనీయులు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల మీద ఈ రోజున కొంతమంది అధికార స్వార్థంతో విష ప్రచారాలు చేస్తున్నారని ఇది సరికాదని అన్నారు. ఇలాంటి ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు



# మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలి..

- షాద్ నగర్ డీసీపీ శిరీష
- షాద్ నగర్ డీసీపీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ..
- పాల్గొన్న డీసీపీ శిరీష ..
- షాద్ నగర్ లో ఘనంగా 80 వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు..



షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 15
ఎంతో మహనీయుల పోరాటాల ద్వారా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ వారితో పోరాడి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారని,దాని ఫలితమే ఇప్పుడు మనం సంతోషంగా జీవించగలుగుతున్నామని షాద్ నగర్ డీసీపీ శిరీష అన్నారు...స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు..ఈ కార్యక్రమానికి డీసీపీ శిరీష ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి తమ లక్ష్యాలను చేరుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని,న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి పోలీసులు సహకరించి వారి సమస్యలను తీర్చుతారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారామ్, రూరల్ సీఐ శ్రీనివాస్. కేశంపేట సీఐ నరహరి. నందిగామ సిఐ వీరబాబు. కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి. ఎస్సైలు రవీంద్ర నాయక్. విజయ్ కుమార్. ప్రణయ్. ఏ సైలు సిబ్బంది తదితరులున్నారు

## లింగరాజుపల్లిలో గ్రామ సర్పంచ్ బొడిగ లింగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ.




సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15 : యాదాద్రి భువనగిరి వలిగొండ మండలం పరిధిలో ఉన్న లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ నిర్వహించారు.
గ్రామపంచాయతీ 30 కుర్చీలు డోనర్ గా ఎర్ర మహేష్ వారి తండ్రిగారు కీర్తిశేషులు ఎర్ర యాదగిరి జ్ఞాపకార్థం సిట్టింగ్ చైర్స్ అందజేశారు.
గ్రామ ప్రజలు పాలకవర్గం ఎర్ర మహేష్ వారి కుటుంబ సభ్యులను అభినందించినారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎవరైనా దాతలుగా సహాయం చేయవచ్చునని గ్రామ అభివృద్ధికి తోడ్పడవచ్చునని ఎవరైనా ఉంటే దాతలుగా ముందుకు రావచ్చునని తెలిపినారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామం పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.